తెలుగు కళా సమితి, సంక్రాంతి సంబరాలు  సందర్భంగా భారత రాయబారి **H.E** వినోద్ కె. జాకబ్ గారు చేసిన ప్రసంగం  (౨౪ జనవరి ౨౦౨౫)

**Speech delivered by Ambassador H.E. Mr. Vinod K. Jacob, on the occasion of Telugu Kala Samithi Sankranthi Celebrations**
**(24 January 2025)**

అందరికి నమస్కారం,

1. ఈ రోజు తెలుగు కళాసమితి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరం. తెలుగు కళాసమితి యొక్క ప్రెసిడెంట్ గారు మరియు కార్యనిర్వాహక కమిటీ సభ్యుల కృషిని నేను అభినందిస్తున్నాను.

2. భోగ భాగ్యాలనిచ్చే భోగి, సరదాలనిచ్చే సంక్రాంతి, పాడి పశువులను పూజించే కమ్మని కనుమ, ఈ కొత్త సంవత్సరంలో ఈ సంక్రాంతి మీ జీవితాలలో కొత్త వెలుగులను నింపాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులందరికి సంక్రాంతి శుభాకాంక్షలు. పంటలు చేతికొచ్చే ఈ శుభ తరుణం మీ జీవితాల్లో ఆనందం మరియు శ్రేయస్సును తీసుకురావాలని కోరుకుంటున్నాను.

3. పోయిన నెలలో జరిగిన భారత విదేశాంగ మంత్రి, గౌరవనీయులు డా. ఎస్. జైశంకర్ గారి బహరేన్ పర్యటన  విజయవంతం కావటానికి క్రియాశీల మద్దతు ఇచ్చిన తెలుగు సమాజానికి ధన్యవాదములు.

4. గత ఏడాది పొడుగునా, కమ్యూనిటీ సంక్షేమ కార్యక్రమాలలో భారత రాయబార కార్యాలయం తో తోడ్పడిన తెలుగు కళాసమితి యొక్క సన్నిహిత సహకారాన్ని అభినందిస్తున్నాను.

5. ఈ సంవత్సరం కూడా మీ ఈ మంచి పనులను కొనసాగించవలసిందిగా మీ అందరిని అభ్యర్థిస్తున్నాను.

జై హింద్, అందరికి ధన్యవాదాలు.